రాగం: ద్విజావంతి

తాళం: తిశ్ర ఆది

రామచంద్రుడితడు రఘువీరుడు

కామితఫలములియ్య గలిగె నిందరికి

1. గౌతము భార్యపాలిటి కామధేనువితడు

ఘాతల కౌశికు పాలి కల్పవృక్షము

సీతాదేవి పాలిటి చింతామణి ఇతడు

ఈతడు దాసులపాలి ఇహపర దైవము

2. పరగ సుగ్రీవుపాలి పరమబంధుడితడు

సరి హనుమంతుపాలి సామ్రాజ్యము

నిరతి విభీషణునిపాలి నిధానము ఈతడు

గరిమ జనకుపాలి ఘనపారిజాతము

3. తలప శబరిపాలి తత్వపు రహస్యము

అలరి గుహునిపాలి ఆదిమూలము

కలడన్నవారిపాలి కన్నులెదుటి మూరితి

వెలయ శ్రీవేంకటాద్రి విభుడితడు